క్లుప్తంగా

ఉపాధి కూలీలకు నీడ సౌకర్యం



భిక్కనూరు : మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఉపాధి కూలీలకు ఎండవేడిమి నుంచి రక్షించుకునేందుకు షేడ్‌నెట్‌ను ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ మంగళవారం ఏర్పాటు చేయించారు. కూలీలందరికి సరిపడే మినరల్ వాటర్ కూడా పనులు జరిగేచోట పెట్టించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్(భాన్సువాడ) : మండలంలోని దుర్కిలో మంగళవారంఉపాధి కూలీలకు సౌకర్యాలను కల్పించారు. ఎంపీవో రాము పర్యవేక్షణలో నీడ, మంచి నీరు, ప్రథమ చికిత్స కిట్లను పంపిణీ చేశారు.కార్యదర్శి యోగి ఉన్నారు.

బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలోని ఆయా వార్డుల్లో మంగళవారం ఎంపీడీవో గోపాల్, కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ పర్యటించి తాగునీరు ఇతర సమస్యలు ప్రజలకు అడిగి తెలుసుకున్నారు.

కామారెడ్డి రూరల్ : మండలంలోని ప్రతి గ్రామంలో అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధిహామీ పని కల్పించాలని ఎంపీవో మలహరి సూచించారు. మంగళవారం మండలంలోని క్యాసంపల్లి గ్రామంలో ఉపాధి పనులను పరిశీలించారు.

ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి



మాచారెడ్డి : ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇన్‌స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐఎస్ఆర్డీ) స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అమృత రాజేందర్ కోరారు. ఈమేరకు పాల్వంచ మండల కేంద్రంలో ఉపాది హామీ కూలీలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు నరేష్, ఐఎస్ఆర్డీ వలంటీర్ హరీశ్, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

తెయూ అధ్యాపక సంఘం ప్రతినిధులకు సన్మానం



భిక్కనూరు : తెయూ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డాక్టర్ మోహన్ బాబు, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ రాజేశ్వరిని సౌత్‌క్యాంపస్‌లో మంగళశారం సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మోహన్‌బాబు, రాజేశ్వరి మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యలను పరిష్కంపజేసేందుకు కృషిచేయడంతో పాటు వర్సిటీ విద్యాభివృద్ధికి తోడ్పాటునందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్‌క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్, అధ్యాపకులు అంజయ్య, నాగరాజు, లలిత, హరిత, ప్రతిజ్ఞ యాలాద్రి, నారాయణ, సునీత, రమాదేవి, శ్రీకాంత్, దిలీప్, నర్సయ్య, శ్రీకాంత్ తదితరులున్నారు.

తనయుడి విజయంపై తల్లి ఆనందం



రాజంపేట : రాజంపేట మండలం ఆర్గొండ గ్రామ సంఘంలో శ్రీ ఆంజనేయ మహిళ సంఘం సభ్యురాలు రామిడి పేట పద్మ కుమారుడు రజినీకాంత్ సివిల్స్ ఫలితాల్లో 587 ర్యాంక్ సాధించిన సందర్భంగా మంగళవారం ఆమె సంఘం సభ్యులకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో సీసీ సాయిలు, ఇందిరా, లక్ష్మి పద్మ, సుమలత సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



మాచారెడ్డి : మండలంలోని సర్దాపూర్ తండాకు చెందిన సునావత్ గంగారాం ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ మేరకు మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మంగళవారం తండాకు చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ. 50వేలు ఆర్థికసాయం అందించారు. జెడ్పీటీసీ రాంరెడ్డి, కామారెడ్డి ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్ చంద్రం తదితరులున్నారు.

పదిలో మెరిసిన విద్యార్థులు

జిల్లావ్యాప్తంగా మంగళవారం పదోతరగతి ఫలితాలు విడుదల కాగా..కొన్నిచోట్ల సర్కారు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. మోడల్ స్కూళ్లలో 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు సన్మానించారు. ఆయా గ్రామాల్లో సైతం విద్యార్థులకు సన్మానాలు జరిగాయి.



వందశాతం ఉత్తీర్ణత సాధించిన అచ్చంపేట జిల్లా పరిషత్ పాఠశాల

నిజాంసాగర్ మండలంలో..

- ఎస్సెస్సీలో 97.98 శాతం ఉత్తీర్ణత
- 5 పాఠశాలల్లో వందశాతం నమోదు



కొట్టం అమృత ప్రవంతి

నిజాంసాగర్(జుక్కల్) : నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణతను సాధించారు. ఉమ్మడి మండలం నుంచి 397 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయగా 389 విద్యార్థులు ఉత్తీర్ణులై 97.98 శాతం ఉత్తీర్ణతను సాధించారని ఎంఈవో దేవిసింగ్ తెలిపారు. అచ్చంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మహమ్మద్ నగర్ జిల్లా పరిషత్, సింగితం జిల్లా పరిషత్, కస్తూర్బాగాంధీ, బాలికలు, అచ్చంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణతను సాధించారు. అచ్చంపేట ఎస్సీ గురుకుల పాఠశాలకు చెందిన ఆర్ ఆకాష్ 9.7 జీపీఏతో మండల టాపర్‌గా నిలిచాడు. అచ్చంపేట ఆదర్శ మోడల్ పాఠశాలకు చెందిన కొట్టంల అమృత 9.5 జీపీఏ, ఎం.శ్రావంతి 9.5 జీపీఏ పాయింట్లు సాధించారు. నిజాంసాగర్ ఉన్నత పాఠశాలలో 97.6 శాతం, అచ్చంపేట జెడ్పీహెచ్ఎస్‌లో, మహమ్మద్ నగర్ జెడ్పీహెచ్ఎస్‌లో, సింగితం జెడ్పీహెచ్ఎస్ 100 శాతం, మల్లూర్ జెడ్పీహెచ్ఎస్‌లో 86.95 శాతం, గాలీపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో 94.11శాతం, కోమలంచ జెడ్పీహెచ్ఎస్‌లో 94 శాతం, అచ్చంపేట ఎస్సీ గురుకులంలో 100 శాతం , కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 100శాతం, అచ్చంపేట ఆదర్శ మోడల్ పాఠశాలలో 97.9 శాతం సాధించారు.

ఉపాధ్యాయుల కృషితోనే..



గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల కృషితోనే 9.7 జీపీఏను సాధించాను. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు చెప్పడంతో పాటు తాను అర్ధరాత్రి వరకు కష్టపడి చదవడంతో మంచి మార్కులను సాధించాను.

– ఆర్ ఆకాశ్, మండల టాపర్

లింగంపేటలో..



కృష్ణవేణి సౌమ్య ప్రవంతి

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని 16 ఉన్నత పాఠశాలల్లో 95శాతం పదో తరగతి విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో రామస్వామి తెలిపారు. ఆయా పాఠశాలకు చెందిన 546 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 516 మంది ఉత్తీర్ణులైనట్లు ఆయన పేర్కొన్నారు. మండల టాపర్‌గా బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కృష్ణవేణి 9.8 జీపీఏ సాధించినట్లు తెలిపారు. అదే పాఠశాలకు చెందిన సౌమ్య 9.7, కేజీబీవీకి చెందిన శ్రవంతి 9.7 జీపీఏ సాధించినట్లు తెలిపారు. అలాగే పర్మళ్ల ఉన్నత పాఠశాల వంద శాతం, మైనార్టీ గురుకుల పాఠశాల 100 శాతం, టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎల్లారెడ్డిలో..



విష్ణువర్ధన్ శ్రీసహస్ర అభినయ

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు పదో తరగతి ఫలితాల్లో అద్భుత విజయాలు సాధించాయి. మండలంలో 15 ప్రభుత్వ పాఠశాలల్లో నాలుగు ప్రభుత్వ పాఠశాలలు పదోతరగతి ఫలితాల్లో వందశాతం ఫలితాలను సాధించినట్లు ఎంఈవో వెంకటేశం తెలిపారు. మండలంలోని అన్నాసాగర్, కల్యాణి, జెడ్పీ ఉర్దూ మీడియం బాలికల పాఠశాల, మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలు వందశాతం ఫలితాలు సాధించగా, సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి మంద్రు విష్ణువర్ధన్ 10 జీపీఏ సాధించారు. మోడల్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు సహస్ర, అభినయ 9.8 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపల్ సాయిబాబా తెలిపారు.

నిరుపేద ఇంట్లో మెరిసిన ముత్యం



సనాను సన్మానిస్తున్న ఉపాధ్యాయుడు

భిక్కనూరు : భిక్కనూరు మండల జంగంపల్లి గ్రామానికి చెందిన సనా అనే విద్యార్థిని మంగళవారం జంగంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి 10జీపీఏ సాధించింది. సనా తల్లిదండ్రులు రేహనా-జహీర్‌ఖాన్ గ్రామంలో కూలీ పనిచేసుకుంటూ జీవిస్తున్నారు. ఇటీవలే తండ్రి జహీర్‌ఖాన్ గల్ఫ్‌కు బతుకుదెరువు కోసం వెళ్లగా తల్లి గ్రామంలోనే కూలిపని చేస్తుంది. 10 జీపీఏ సాధించిన సనాను 'సాక్షి' పలుకరించగా తన తల్లిదండ్రులు కష్టపడి పదివించారని, కంప్యూటర్ ఇంజినీర్ ఉద్యోగం సాధించి వారికి అండగా ఉంటానన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని సనాను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. గ్రామస్తులు సైతం నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు లింబాద్రి, గఫూర్ శిక్షక్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ మండలంలో..



ఐశ్వర్య శతాక్షి అఖిల అమూల్య

బాన్సువాడ రూరల్ : బాన్సువాడ మండలంలో పదోతరగతిలో ఫలితాల్లో 85.47 శాతం విద్యార్థులు పాసయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గురుకుల, కేజీబీవీ విద్యాలయాల్లో 943 మందికి గాను 806 మంది పాసవ్వగా 137 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. తిర్మలాపూర్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఈసారి కూడా 100 శాతం ఫలితాలు సాధించగా దేశాయిపేట్ జెడ్పీ హైస్కూల్‌లో 57.14 శాతం మాత్రమే పాసయ్యారు. కొత్తాబాదిలోని మోడల్ స్కూల్‌లో 96.91 శాతం పాసవ్వడమే కాకుండా ఐశ్వర్య, శతాక్షి 10 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపల్ ఫకీరయ్య తెలిపారు. బోర్లంక్యాంప్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ 97.44 శాతం ఫలితాలు సాధించగా జీ. అఖిల 9.8 జీపీఏ, టీ.హాసిని, ఎం అనురాధ 9.7 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపల్ పద్మకుమారి తెలిపారు. అలాగే బోర్లంరోడ్డులోని మైనార్టీ స్కూల్‌లో 97.01 శాతం ఉత్తీర్ణత సాధిండంతో పాటు జీ. సాత్విక 9.8, తహూర తహ్మీన్, ఎం. మాధురి 9.7 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపల్ ధనలక్ష్మి తెలిపారు. కొయ్యగుట్టలోని సోషల్‌వెల్ఫేర్ స్కూల్‌లో 94.87శాతం ఫలితాలు నమోదు కాగా పి.అమూల్య 9.7, వేదవతి 9.5 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు. కోనాపూర్ జెడ్పీహైస్కూల్ విద్యార్థిని ప్రియదర్శిని 9.5, టీ. సాత్విక 9.2 జీపీఏ సాధించారు. గవర్నమెంట్ హైస్కూల్ బాన్సువాడకు చెందిన డి. హాసిని 9.2, బి. శైలజ 9.0 జీపీఏ సాధించారు. అలాగే హన్మాజీపేట్ జెడ్పీ హైస్కూల్‌కు చెందిన కే.రాధిక 9.5 జీపీఏ, జెడ్పీహైస్కూల్ తాడ్కోల్‌కు చెందిన సలోని, బోర్లం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన దేవావత్ కార్తిక్, బాన్సువాడలోని జెడ్పీహైస్కూల్ బాలికల పాఠశాలకు చెందిన బి.లక్ష్మి 9.0 జీపీఏ సాధించారు.

నస్రుల్లాబాద్‌లో..



ఏ శృతి కె నితిన్

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలో పదోతరగతి ఫలితాల్లో నస్రుల్లాబాద్ మండల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. అందులో భాగంగా గిరిజన గురుకుల బాలుర పాఠశాల విద్యార్థి కె.నితిన్ శ్రీవాణి విద్యార్థిని శృతి 10కి 10 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా ఎంఈవో నాగేశ్వర్ రావు, హెచ్ఎం విద్యార్థులను అభినందించారు. మెదక్ రీజినల్‌లోనే నితిన్ మొదటి స్థానం సాధించడంతో ఆర్సీవో సంపత్ అభినందనలు తెలిపారు.

రూరల్‌లో తగ్గిన ఉత్తీర్ణత

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్సెస్సీ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణతలో వెనకబడ్డాయి. మండలంలో మొత్తం 18 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా కేవలం మూడు పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత వచ్చింది. చిన్నమల్లారెడ్డి బాలికల ఉన్నత పాఠశాల, జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలు, నర్సన్నపల్లి ఉన్నత పాఠశాలలు మాత్రమే 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ప్రభుత్వ ఉపాధ్యాయులు 100 శాతం ఫలితాలపై దృష్టి సారించలేదని విమర్శలు ఉన్నాయి. కామారెడ్డి జిల్లా కేంద్రంలో డీఈవో ఉన్నప్పటికీ విద్యాశాఖ పనితీరు మెరుగు పర్చాలేకపోయారని ఆరోపణలు వస్తున్నాయి.

ఎస్పీఆర్ విద్యార్థులకు ఉత్తమ మార్కులు

కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని ఎస్పీఆర్ పాఠశాలలో చదివిని 23 మంది విద్యార్థులకు పదోతరగతి ఫలితాల్లో 10 జీపీఏ మార్కులు సాధించారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మారుతీ, పాఠశాల ఇన్‌చార్జి భాస్కర్ తదితరులు అభినందించారు. అలాగే జిల్లా కేంద్రంలోని ఆర్కిడ్స్, బీ టాపర్స్, వివేకానంద, వాసవి, విద్యానికేతన్ తదితర ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు తమ ప్రతిభ చాటారు.

దుఃఖాన్ని దిగమింగి..



బుర్ర శైలజ

బాన్సువాడ రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన బుర్ర శైలజ పదోతరగతి చదువుతున్న సమయంలో ఆమె తల్లి శారద మరణించింది. దుఃఖంలో పాఠశాలకు వెళ్లకుండా డ్రాపౌట్ అయిన శైలజను పాఠశాల ఉపాధ్యాయ బృందం, మేనమామ నరేష్ సముదాయించి తిరిగి పాఠశాలకు పంపించారు. తల్లి మృతి చెందిన దుఃఖాన్ని దిగమింగి చక్కగా చదువుకుని పరీక్షలకు హాజరైంది. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో 9.0 జీపీఏ సాధించి స్కూల్ సెకండ్ టాపర్‌గా నిలిచింది. ఎల్లారెడ్డి మండలం భవానీపేట్‌కు చెందిన శైలజ ప్రస్తుతం బాన్సువాడ మండలం పోచారం గ్రామానికి చెందిన మేనమామ ఐకేపీ వీఓఏ నరేష్‌గౌడ్ వద్ద ఉంటూ చదువుకుంటోంది.

జ్యోతీబాపూలే విద్యార్థుల ప్రతిభ



ఏ సాత్విక కే సాత్విక విశిష్ట పూజ నవోదయ తనుశ్రీ స్పందన ముక్తావళి

భిక్కనూరు : మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఉన్న జ్యోతీబాపూలే పాఠశాలలో పదోతరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థినులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మణిదీప్తి మంగళవారం తెలిపారు. పాఠశాలలో 67 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరు అవగా 10 జీపీ పదిమంది విద్యార్థినులు సాధించారని ఆమె పేర్కొన్నారు. నాలుగేళ్లుగా తమ పాఠశాలకు చెందిన విద్యార్థినులు 10 జీపీఏను అధిక మొత్తంలో సాధిస్తున్నట్లు తెలిపారు. అలాగే జంగంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న సనా అనే విద్యార్థిని 10జీపీఏ సాధించారు.

సదాశివనగర్ మోడల్‌లో శతశాతం ఉత్తీర్ణత

రామారెడ్డి : సదాశివనగర్ మోడల్ స్కూల్ పదోతరగతిలో 11 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపల్ భానుమతి తెలిపారు. 98 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 98 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.

భిక్కనూరులో 94.15 శాతం..

భిక్కనూరు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి ఫలితాల్లో 94.15 శాతం విద్యార్థులు మంగళవారం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 513 మందికి గాను 483 మంది ఉత్తీర్ణత సాధించారు. తిప్పాపూర్, కాచాపూర్, పెద్దమల్లారెడ్డి బాలికల ఉన్నత పాఠశాల, కసూర్బ పాఠశాల, జ్యోతిభాపూలే పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

గాంధారిలో 74 శాతం..

గాంధారి(ఎల్లారెడ్డి) : పదో తరగతిలో మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 74 శాతం ఉత్తీర్ణత సాధించారు. జెడ్పీ ఉన్నత పాఠశాల గాంధారి విద్యార్థి కృష్ణగోపాల్ 9.5 జీపీఏ సాధించాడు. పేట్‌సంగెం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈశ్వర్-9.3, జె. అశోక్-9.2 జీపీఏ సాధించారు. మండలం నుంచి మొత్తం 302 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో నుంచి 225 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 107 విద్యార్థులకు గాను 79 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉన్నత పాఠశాల పోతంగల్ కలాన్ 35 మందికి గాను 28, గౌరారం-13 కు గాను ఐదుగురు, చద్మల్31 కి 21 మంది, పేట్ సంగెం 50 మందికి 40 మంది, కేజీబీవీలో 33కి 28 మంది పాసయ్యారు.

సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

బిచ్కుంద(జుక్కల్): మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతిలో సత్తాచాటారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఫత్లాపూర్, వాజిద్‌నగర్, మైనారిటీ గురుకుల, జ్యోతిబాపూలే గురుకుల, శాంతాపూర్ స్కూళ్లు 100 శాతం ఉత్తీర్ణులయ్యారు. మండలంలో 85శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో రాములు నాయక్ తెలిపారు. జ్యోతిబాపూలే విద్యార్థి స్వరాజ్ 9.8 పుల్కల్ పాఠశాల విద్యార్థి ప్రమీల 9.5సాధించి మండల టాపర్లుగా నిలిచారు.

దోమకొండలో సర్కారు స్కూళ్ల హవా

దోమకొండ : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 81 మంది విద్యార్థులకు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన శ్రీశాంత్ 10 జీపీఏ సాధించాడు. బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 82 మందికి 81 మంది పాసయ్యారు. రోహిని 10 జీపీఏ సాధించింది. జిల్లా పరిషత్ పలుగ్గడ్డ పాఠశాలలో 19 మందికి 100 ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ అంబారిపేట స్కూల్‌లో 47 మందికి 43 మంది, ముత్యంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 36 మందికి 34 మంది పాసయ్యారు. సంగమేశ్వర్ ప్రభుత్వ పాఠశాలలో 15 మందికి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల స్కూల్‌లో 79 మందికి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో 33మందికి అందరూ పాసయ్యారు. అభ్యుదయ పాఠశాలకు చెందిన 54 మందికి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. త్రివేణి స్కూల్‌లో 100శాతం పాసయ్యారు.

పది ఫలితాల్లో మెరిసిన విద్యార్థినులు



గంగన్నగారి బృంద



మహ్మద్ సదియా

రాజంపేట : పదో తరగతి ఫలితాల్లో విద్యార్థినులు సత్తాచాటారు. రాజంపేట మండలంలో మొత్తం 299 మంది పదోతరగతి పరీక్షలు రాయగా 287 మంది ఉత్తీర్ణతతో 96 శాతం సాధించినట్లు ఎంఈవో రామస్వామి తెలిపారు. ఆర్గొండ ప్రభుత్వ పాఠశాల, రాజంపేట బాలికల ఉన్నత పాఠశాల, గుండారం ప్రభుత్వ పాఠశాలతో పాటు కేజీబీవి పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణతను సాధించాయి. తలమడ్ల పాఠశాలకు చెందిన గంగన్నగారి బృంద 9.8, మహ్మద్ సదియా 9.8 జీపీఏ, కేజీబీవీ పాఠశాలలో ఎస్ శివాని , పీఆర్ మోనాలి 9.7 జీపీఏ సాధించారు. ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంఈవో రామస్వామితో పాఠశాలల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

మాచారెడ్డిలో 95.7 శాతం ఉత్తీర్ణత



జుబేరియా ప్రజ్ఞ లిఖిల్ గౌడ్

మాచారెడ్డి : మండలంలోని 13 ప్రభుత్వ, ఒక ప్రైవేట్ పాఠశాలల్లో కలిపి 541 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరు కాగా 518 మంది ఉత్తీర్ణులయ్యారు. 95.7 ఉత్తీర్ణత శాతం నమోదు కాగా 7 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో ముగ్గురు విద్యార్థులు 10 జీపీఏ సాధించారు.

అక్కాపూర్‌లో 16 మందికి 16, ఆరేపల్లి ఆరుగురికి ఐదుగురు, భవానీపేట 26కు 26, చుక్కాపూర్ 41కి 40, ఫరీద్‌పేట 35 కు 34, ఇసాయిపేట 50కి 49, లచ్చాపేట 18కి 17, మాచారెడ్డి 75కు 75, పాల్వంచ 118 కి 109, సోమారంపేట 35 కు 35, ఎల్లంపేట 37 కు 28, ఘన్‌పూర్ 19 కి 19, కేజీబీవీ 24 కు 24, ఆర్ఆర్ ప్రైవేట్ స్కూల్ పాల్వంచ మర్రి 41 కి 41 మంది పాసై వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ఎంఈవో ఎల్లయ్య విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

బాన్సువాడ మండలంలో..



లతిక సాయిరోహిత్ ప్రణవి సాహిత్య సహస్ర విఘ్నేశ్

బాన్సువాడ : బాన్సువాడ పట్టణంలోని నూటాన్స్ హైస్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు 10 జీపీఏ సాధించిన మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. లతిక, సాయిరోహిత్, ప్రణవి, సాహిత్య, సహస్రాలు 10 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపల్ మహేందర్ తెలిపారు. కోనా బాన్సువాడ ఉన్నత పాఠశాలలో 51 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికల ఉన్నత పాఠశాలలో 69.23 శాతం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 72.73 శాతం, బాలుర ఉన్నత పాఠశాలలో 85.71 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి నాగేశ్వర్‌రావు తెలిపారు. బీర్కూర్ ఉన్నత పాఠశాలలో చదివిన యాట విఘ్నేష్ 10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు.

సంక్షిప్తం

కార్మికులకు పనిదినాలు కల్పించాలి

దోమకొండ : బీడీ కార్మికులకు నెలకు 26 రోజుల పని దినాలు కల్పించాలని తెలంగాణ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి శివంది సత్యం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దేశాయి బీడీ కంపెనీ కార్మికులతో ఆయన మాట్లాడారు. బీడీ కార్మిక సంఘం ప్రతినిధులు రాజేందర్, హసన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా

బీబీపేట: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మండల రైతు బందు మాజీ అధ్యక్షుడు మాందాపూర్ గ్రామానికి చెందిన అంకన్నగారి నాగరాజు గౌడ్ మంగళవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ కల్యాణం

బీబీపేట : మండలంలోని మల్కాపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న శ్రీ రేణుకా జమదగ్ని ఉత్సవాల్లో బాగంగా మంగళవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ కల్యాణం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. గౌడ సంఘం సభ్యులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

'పార్టీకి నమ్మకద్రోహం చేశారు'



బీబీపేట : పదేళ్లుగా బీబీపాటిల్ బీఆర్ఎస్ నుంచి ఎంపీగా ఉంటూ పార్టీకి నమ్మకద్రోహం చేసి బీజేపీలోకి వెళ్లారని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌నే గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రేమ్‌కుమార్, ఎంపీపీ బాలమణి, పట్టణ అధ్యక్షుడు దేవునిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పర్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ బాల్‌రాజుగౌడ్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు.

డీసీఎంఎస్ చైర్మన్‌కు సన్మానం

బీబీపేట: డీసీఎంఎస్ ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏదుల్ల ఇంద్రసేనారెడ్డిని మంగళవారం కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ రాంరెడ్డి బీబీపేటలోని కాంగ్రెస్‌కార్యాలయంలో సన్మానించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుతారి రమేష్, మాజీ సర్పంచ్ వెంకట్‌గౌడ్ తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీలు

రాజంపేట : రాజంపేట మండలంలోని బస్వన్న పల్లి మాజీ సర్పంచ్‌లు బండారి శ్రీనివాస్, సుజాత శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు భాగ్యలక్ష్మి బ్రహ్మం, మాజీ సొసైటీ డైరెక్టర్ సాయిరెడ్డితో పలువురు బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

దోమకొండ : మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయ అమ్మవారిని మంగళవారం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధికి రూ. 20 వేలు అందజేశారు. ఆలయకమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రావ్, ఎంపీపీ కానుగంటి శారద, సీనియర్ నాయకులు కుంచాల శేఖర్, ఎంపీటీసీ సభ్యులు కడారి రమేష్, మాజీ ఉపసర్పంచ్‌లు గజవాడ శ్రీకాంత్, బొరెడ్డి కిషన్‌రెడ్డి తదితరులున్నారు.